# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 03-07-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **దేశంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కేంద్రమంత్రి రాందాస్ అథవాలే పేర్కొన్నారు.**
2. **గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా మిగులు జలాలను సద్వినియోగం చేసుకోవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.**
3. **ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ రేపు పర్యటిస్తారు.**
4. **రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది.**
5. **పోలవరం తొలివిడత పనులు డిసెంబరులోపు పూర్తి చేస్తామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.**

==========================

కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి రాందాస్ అథవాలే చిత్తూరు జిల్లాలో ఈరోజు పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 30 మంది దివ్యాంగులు, వయోవృద్ధులకు కేంద్ర ప్రభుత్వం అందించే సహాయ జీవన పరికరాలను కేంద్ర మంత్రి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిరుపేదలకు ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటోందని వివరించారు.

--------------------------

గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు ద్వారా సముద్రంలోకి వెళ్లే నీటిని వినియోగించుకోవడం ద్వారా మిగులు జలాలు సద్వినియోగం చేసుకోవచ్చని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. చిత్తూరు జిల్లాలో పర్యటిస్తున్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ..

వాయిస్.. 30 సెకన్లు

అనంతరం కుప్పం ప్రభుత్వ ఆస్పత్రిలోని నెర్వ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్‌తో కలిసి ఈరోజు ప్రారంభించారు. ఈ మధ్యాహ్నం శివపురంలోని

స్వగృహంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. ఈ సాయంత్రం పార్టీ నాయకులతో సమావేశం అవుతారని అధికారులు తెలిపారు.

---------------------------

ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి కే.పవన్ కల్యాణ్ రేపు పర్యటిస్తారు. ఈ సందర్భంగా నరసింహ పురం గ్రామంలో 12 వందల 90 కోట్ల రూపాయల తాగునీటి పథకం పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

---------------------------

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో 'సుపరిపాలనలో తొలి అడుగు 4.1' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలతో పాటు ఆయా నియోజకవర్గాల, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషి వంటి అంశాలను మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు ప్రజలకు వివరిస్తారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం సీతారాంపురంలో నిన్న హోంమంత్రి వి. అనిత మాట్లాడుతూ..

వాయిస్...32 సెకన్లు

---------------------------

విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపారం చేసేవారు వ్యవసాయ ఇన్‌పుట్ లైసెన్స్ ఇంజిన్-ఏజీఐఎల్ఈ వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి.రాజశేఖర్ సూచించారు. అమరావతి రాష్ట్ర సచివాలయంలో ఏజీఐఎల్ఈ యాప్‌ను ఆయన నిన్న ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాప్‌లో రియల్ టైమ్ మానిటరింగ్ డ్యాష్ బోర్డు, ఆధునిక నివేదికలు, విశ్లేషణలు, సప్లై మేనేజ్‌మెంట్, ఈ-గవర్నెన్స్ ఇంటిగ్రేషన్ తదితర వివరాలు ఉంటాయని వివరించారు.

---------------------------

పర్యాటకాభివృద్ధి, ఆర్థిక ప్రగతిలో విశాఖపట్నం కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర పోర్టులు, నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. విశాఖపట్నానికి వచ్చిన పర్యాటక నౌక కార్డేలియాను పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసి కేంద్ర మంత్రి దృశ్య మాధ్యమం ద్వారా నిన్న ప్రారంభించారు. పర్యాటక హితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ప్రత్యేక విధానాలు రూపొందించి అమలు చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలుపుతూ..

వాయిస్ .. 33 సెకన్లు

---------------------------

విభిన్న ప్రతిభావంతుల వైకల్య నిర్ధారణకు ఈరోజు నుంచి సదరం ధృవీకరణ పత్రాల కోసం స్లాట్ బుకింగ్ ప్రారంభిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జులై నుంచి సెప్టెంబరు వరకు మూడు నెలలకు గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో ఆన్ లైన్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. స్లాట్‌లు బుక్ చేసుకున్న వారికి ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు పరీక్షలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారని పేర్కొన్నారు.

---------------------------

పోలవరం తొలివిడత పనులు డిసెంబరులోపు పూర్తి చేయనున్నట్లు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణతో కలిసి ఆయన నిన్న పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు  మాట్లాడుతూ.. .

..వాయిస్...33 సెకన్లు

---------------------------

నీటి సంరక్షణ, నిర్వహణతో పాటు, ముఖ్యంగా వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం జలశక్తి అభియాన్‌లో వర్షపునీరు ఒడిసిపట్టడం “క్యాచ్ ది రైన్” కార్యక్రమాన్ని చేపట్టింది. “ప్రజా అవగాహన దిశగా నీటి సేకరణలో ప్రజల భాగస్వామ్యం“ అనే ఇతివృత్తంతో దేశవ్యాప్తంగా 148 జిల్లాలలో ఈ ప్రచారాన్ని ఈ ఏడాది మార్చి 22 నుండి నవంబర్ 30 వరకు నిర్వహిస్తోంది.  ప్రజలు వర్షపు నీటిని సేకరించి, భవిష్యత్తులో ఉపయోగించుకునేలా ప్రోత్సహించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.

ఇందులో భాగంగా వాతావరణ మార్పుల ద్వారా పెరుగుతున్న నీటి కొరత  నేపథ్యంలో నీటి భద్రత, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవనం ప్రాముఖ్యతపై పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

---------------------------

అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నాం. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ సంచుల వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని... వాటి స్థానంలో కాగితం, వస్త్రంతో చేసిన సంచులను ఉపయోగించాలని అవగాహన కల్పిస్తూ ప్రపంచ వ్యాప్తంగా జూలై 3వ తేదీన ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. భూమిపైన, సముద్రంలోనూ ప్లాస్టిక్ సంచులు ప్రకృతికి హాని కలిగిస్తాయని, అవి భూమిలో కలిసి పోయేందుకు వంద నుండి 500 సంవత్సరాలు పడుతుందని తెలియజేస్తూ.. అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

---------------------------

రాష్ట్రంలోని ప్రస్తుత వాతావరణ పరిస్థితి గురించి అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎమ్. వెంకటరావు ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...17 సెకన్లు

=====================